కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే అమ్మేస్తరు..

కిష్టాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

చించోల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న స్పీకర్ పోచారం

తాడ్కోల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ కుమ్మరి రాజమణి

బాన్సువాడ, నవంబర్ 4 : ఎన్నికలు వచ్చాయని, పూటకో పార్టీవాళ్లు వచ్చి మోచేతికి బెల్లం పెట్టి, లేని పోని మాటలు చెప్పి నమ్మబలుకుతారని.. కాంగ్రెస్, బీజేపీ వాళ్లను నమ్మితే రాష్ట్రాన్ని, దేశాన్ని అమ్మేస్తరని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. బీర్కూర్ తండా, కిష్టాపూర్, చించోల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పదేండ్ల కాలంలో చేసిన అభివృద్ధి పనులు, గ్రామాలకు కేటాయించిన నిధుల వివరాలను పోచారం శ్రీనివాసడ్డి ప్రజలకు వివరించారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వంద శాతం పూర్తి చేశానన్నారు. రాజకీయంగా ఇదే తన చివరి ఎన్నికలు అని, మీరందరూ మంచి మనస్సుతో ఆశీర్వదించి ఈ నెల 30న జరిగే పోలింగ్ కేంద్రాల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని స్పీకర్ పోచారం విజ్ఞప్తి చేశారు. డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, బీర్కూర్ ఎంపీపీ రఘు, జడ్పీటీసీ స్వరూపాశ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీశ్, ఏఎంసీ మాజీ చైర్మన్ అశోక్, ఎంపీటీసీ సందీప్ పటేల్, వైస్ ఎంపీపీ కాశీరాం, దుంపలపల్లి రాజు, మండల యువజన విభాగం అధ్యక్షుడు శశికాంత్, భాను ప్రశాంత్‌గౌడ్, రాంబాబు, బాబు, శ్రీనివాస్, సాయిలు, అంబయ్య, లాడేగాం గంగారాం, అంజాగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఆరిఫ్, మన్నన్, వెంకట్‌రెడ్డి, హైమద్, ప్రదీప్ పంతులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

కోటగిరి/బాన్సువాడ రూరల్/నస్రుల్లాబాద్/ రుద్రూర్, నవంబర్ 4 : బాన్సువాడలో ఎగిరేది గులాబీ జెండానే అని, బాన్సువాడ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని బీఆర్ఎస్ శ్రేణులు, ఎత్తొండ సర్పంచ్ సిరిగిరి సాయిబాబా, ఉప సర్పంచ్ సుజాతాదేవేందర్, ఆనంద్, హన్మంతు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కోటగిరితోపాటు మండలం ఎత్తొండలో గ్రామంలో గడప గడపకూ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఫారూఖ్, వెంకటేశ్, సర్పంచ్ పత్తి లక్ష్మణ్, అనిల్ కులకర్ణి, కూచి సిద్ధు, గజేందర్, సాయిబాబా, ఆకుల పోశెట్టితోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బాన్సువాడ మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ దొడ్ల నీరజ, జడ్పీటీసీ పద్మ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌నాయక్, రాజేశ్వర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింహులు, బోర్లం, బుడ్మి సొసైటీ అధ్యక్షులు గంగుల గంగారాం, సంగ్రాం నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్ మండలం అంకోల్ తండా గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నస్రుల్లాబాద్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, ఎంపీపీ పాల్త్య విఠల్, సర్పంచ్ బద్యా, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రాము, విండో వైస్ చైర్మన్ అరుణ్, నాయకులు ప్రతాప్‌సింగ్, మోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రుద్రూర్ మండలం చిక్కడ్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడు మోహన్, ఉపసర్పంచ్ నరేందర్, సీనియర్ నాయకులు హన్మంతు, మక్కయ్య, రాజయ్య, నక్క గంగాధర్, సాయిలు, పరమేశ్, సోషల్‌మీడియా కన్వీనర్ లాల్‌మహ్మద్, భీమయ్య తదితరులు ఉన్నారు.

- తిమ్మాపూర్ నుంచి ప్రచారం ప్రారంభించిన పోచారం
- రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం..
- ఊరూర పోచారానికి బ్రహ్మరథం..

అభిమానానికి వందనం..

బాన్సువాడలో ర్యాలీ తరలివస్తున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, స్పీకర్ అభిమానులు

బాన్సువాడలో తాను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా శనివారం నామినేషన్ వేసిన సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తరలివచ్చిన అభిమానులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మొదటి రోజు బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్, బీర్కూర్ తండా, కిష్టాపూర్, చించోలి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు వర్ని మండలంలోని సిద్ధాపూర్, గోకులదాస్ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.

– బాన్సువాడ, నవంబర్ 4

నృత్యాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

నేడు పోచారం ఎన్నికల ప్రచారం

బాన్సువాడ, నవంబర్ 4 : బాన్సువాడ బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి ఆదివారం వర్ని మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 8.30 గంటలకు సిద్ధాపూర్, 10 గంటలకు శ్యాంరావు తండా, 11 గంటలకు కోకల్‌దాస్ తండా, 12.30 గంటలకు చల్కతండా, మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరు క్యాంపు, 3 గంటలకు పైడిమల్, 4 గంటలకు చింతల్‌పేట్‌తండాలో ప్రచారం నిర్వహించనున్నారు.

నామినేషన్‌కు తరలివెళ్లిన

బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డితో చందూర్ మండల నాయకులు

కోటగిరి/మోస్రా (చందూర్), నవంబర్ 4 : బాన్సువాడలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేయడంతో కోటగిరి ఉమ్మడి మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డిని కలిసి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని పలువురు నాయకులు స్పష్టం చేశారు. చందూర్, మోస్రా మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సభాపతి కి మద్దతు తెలుపుతూ బాన్సువాడలోని నామినేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో చందూర్, మోస్రా మండలాల బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

ఆజ్ కీ తస్వీర్

సెంటిమెంట్ కారుతో సెల్ఫీలు

బాన్సువాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి సెంటిమెంట్ కారు 7007 అంబాసిడర్ కారు. కానీ.. స్పీకర్‌కు అదృష్టం కలిసొచ్చిన కారు అని వరుసపెట్టి నాయకులు సెల్ఫీలు, ఫొటోలకు పోజులిచ్చారు. ఐదేండ్లకు ఒక్కసారి బయటికి వచ్చే కారును నామినేషన్ కోసం స్పీకర్ స్వగృహంలో శనివారం ఉంచడంతో కారుతో ఉదయం నుంచి సాయంత్రం వరకు సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు క్యూ కట్టారు అభిమానులు. –బాన్సువాడ, నవంబర్ 4

ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాపర్ చోరీ

ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి గుర్తు తెలియని దుండగులు కాపర్‌ను చోరీ చేశారని ఎస్సై కృష్ణకుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాన్స్‌ఫార్మర్ లోపల సుమారు రూ.50 వేలు విలువ చేసే కాపర్ వైర్‌ను చోరీ చేశారన్నారు. అనంతరం ట్రాన్స్‌ఫార్మర్‌ను రోడ్డుపై పదిలేసి వెళ్లినట్లు తెలిపారు. వర్ని పోలీస్ స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

8న మండల సర్వసభ్య సమావేశం

రుద్రూర్, నవంబర్ 4 : రుద్రూర్ మండలకేంద్రంలో ఈ నెల 8న ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాలగంగాధర్ తెలిపారు. మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు నివేదికలతో హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశం 8న మండల సమాఖ్య భవనంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.